## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

**కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి**



నాగారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభా వేదికపై నాయకులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్/మేడ్చల్ కలెక్టరేట్, నవంబరు 7:** కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం నాగారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి పాల్గొన్నారు. అదేవిధంగా బోడుప్పల్ 28వ డివిజన్ పరిధిలో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మేయర్ బుచ్చిరెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామంటున్నారని, పంటలకు 3 గంటల కరెంట్ సరిపోతుందా అన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మరికొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఆ పనులు పూర్తి కావాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.నాలుగున్నరేళ్లలో నాగారంను ఎంతో అభివృద్ధి చేశామని, 100 ఫీట్ల రోడ్డుతో పాటు కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఎన్నికల తర్వాత తిరిగి అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందానమని చెప్పారు. చేసిన అభివృద్ధి కండ్ల ముందు కన్పిస్తుంటే కాంగ్రెస్‌ను ప్రజలెలా నమ్ముతారని ప్రశ్నించారు. కారు గుర్తుకు ఓటేసి, బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని మంత్రి ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి భారీగా తరలివచ్చిన జనాన్ని చూసి ఆనందంగా నాయకులతో కలిసి, నృత్యం చేశారు. నాయకులు,కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మల్లేశ్, నాయకులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



బోడుప్పల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్‌లో ప్రచారం భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి, చామకూర శాలినీ రెడ్డి



ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ 13వార్డులో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బోడుప్పల్ బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయీ బ్రాహ్మణులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, డాక్టర్ ప్రీతిరెడ్డి



ఘట్‌కేసర్ రూరల్: కొర్రెములలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న వెంకటేశ్ గౌడ్ తదితరులు

# బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

- ఇంటింటికీ శ్రేణుల విస్తృత ప్రచారం
- ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన
- మల్లారెడ్డికి పెరుగుతున్న మద్దతు



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాలమొల్ల లక్ష్మీనారాయణను పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న మంత్రి

**శామీర్‌పేట, నవంబర్ 7:** బీఆర్‌ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం తూంకుంట మున్సిపాలిటీ ఉప్పర్‌పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొలమొల్ల లక్ష్మీనారాయణతో పాటు 10 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి బీఆర్‌ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గెలుపు లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్‌పల్లి మాజీ సర్పంచ్ రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, వెంకటేశ్, బాలు పాల్గొన్నారు.

### కులవృత్తులకు సీఎం కేసీఆర్ పెద్దపీట

**బోడుప్పల్:** బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే కులవృత్తులకు పూర్వవైభం వచ్చిందని రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ చామకూర ప్రీతి రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డిలు అన్నారు. మంగళవారం 5వ డివిజన్‌తో పాటు స్థానిక వేద కన్వెన్షన్ హాల్‌లో కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు 250 యూనిట్లకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు బీసీబంధు ద్వారా వృత్తి పరికరాలను అందించిదని పేర్కొన్నారు. పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయీ బ్రాహ్మణులు ప్రీతిరెడ్డి సంమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికి పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు, నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చూసి గెలిపించండి

**మేడ్చల్:**అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, మంత్రి మల్లారెడ్డి కోడలు శాలినీ రెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం మంత్రి మల్లారెడ్డి మద్దతుగా మేడ్చల్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు.

### మంత్రి గెలుపునకు కృషి చేయాలి

**కీసర:** మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం బీఆర్‌ఎస్ శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం కీసర మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నేతలు కలిసి మంత్రి మల్లారెడ్డి గెలుపుకు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం చేశారు.

### పీర్జాదిగూడలో..

**పీర్జాదిగూడ:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిందని కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో నాయకులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:MEDCHAL**

**I.A.No.293 OF 2023**
IN
**O.S.No.129 OF 2018**

Between:
SMT.R.PENTAMMA And others
..PETITIONERS/PLAINTIFFS
AND
CHELKA ASHOK And another
...RESPONDENTS/DEFENDANTS

To
D-1 Chelka Ashok, S/o. Late C.Sathaiah, Aged about 39 Years,
D-2 Chelka Peddiraju, S/o.Late C.Sathaiah, Aged about 37 Years,
Both are R/o. H.No.1-36, Adarspalle Village, Shameerpet Mandal, Medchal District.

Take notice that the above named Plaintiff filed the above Suit against Defendants for Partition and Separate Possession in respect of Suit Schedule Property. In the above suit, the Petitioners/Plaintiffs had filed the above I.A against the Respondents/Defendants which includes you and the said I.A is posted tofor your appearance and filing of Counter. Hence you are hereby directed to appear either in person or through an Advocate on the said date i.e. 17-11-2023 at 10.30 a.m. before the above Court, failing which the matter will be decided basing on the documents available on record.

**BY ORDER OF COURT**

**Sd/- P.ANJANEYULU, Advocate**
# 1-10-28/234/68, Nagarjuna Nagar Colony, Kushaiguda, ECIL, Hyderabad-5000862
Phone:9704907373

